01ATP11F_01ATP11F.qxd 11-03-2026 PM 11:35 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 12 మార్చి 2026 పేజీలు : 04




అశ్వవాహనంపై ఊరేగుతున్న శ్రీవారు

# దేవేరుల అలక తీర్చిన శ్రీవారు

- ఆకట్టుకున్న అలకోత్సవం
- అశ్వ వాహనంపై దర్శనం ఇచ్చిన ఖాద్రీశుడు

**కదిరి, మార్చి 11 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగమైన అలకోత్సవాన్ని బుధవారం రాత్రి కన్నుల పండువగా నిర్వహించారు. ఈ ఉత్సవాన్ని ఆలయ ఈఓ, ఉప కమిషనర్ వి.శ్రీనివాసులు నివాసం వద్ద నిర్వహించారు. కళ్యాణోత్సవం నాటి నుంచి రోజుకొక వాహనంపై ఊరేగుతూ భక్తులను తప్ప తమను పట్టించు కోవడం లేదంటూ శ్రీదేవి భూదేవి అమ్మవార్లు అలక పానుప ఎక్కడం, వారిని శ్రీవారు అనునయించే ఘట్టాలు అలకోత్సవం. అమ్మవార్ల తరుపున ఈఓ వకాల్తు పుచ్చుకోగా, శ్రీవారు అమ్మవార్ల మధ్య సంభాషనను ఆలయ అర్చకులు భక్తులకు వినిపించడం ఈ ఉత్సవ ప్రత్యేకత. సృష్టిలో సర్వము తామేనని, లోక కళ్యాణార్థం తాను భక్తులచెంతకు వెళ్తున్నాని శ్రీవారు నచ్చ జెప్పడంతో అమ్మవార్లు శాంతించి యాగశాల ప్రవేశం గావించారు. ఈ ఉత్సవానికి ఆలయ ఈఓ ఉభయ దారులుగా వ్యవహరించి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. పట్టణంలోని ప్రముఖులతోపాటు పెద్ద ఎత్తున భక్తులు ఈ ఉత్సవాన్ని వీక్షించారు. అనంతరం శ్రీవారు అశ్వవాహనంపై కొలువు తీరి తిరుమడ వీధుల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. 15 రోజులపాటు నిర్వహించిన బ్రహ్మోత్సవాలు విజయవంతం అయ్యాయని, చాటి చెప్పేందుకు శ్వేత అశ్వవాహనంపై దర్శనం ఇచ్చారు.

**నేడు తీర్థవాది :**

లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం తీర్థవాది జరగనుంది. ఈ ఉత్సవానికి అంకురార్పనణ జరిగినప్పటి నుంచి యాగశాలలో కొలువు తీరిన శ్రీవారు గురువారం ఆలయ ప్రవేశం చేయనున్నారు. ఈ ఉత్సవంలో భాగంగా ఉదయం నిత్య పూజల అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారు ఆలయ ప్రాంగణంలో కొలువు తీరుతారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు, భక్తులు అన్న బేదం లేకుండా అందరూ రంగులు చల్లుకుని వసంతోత్సవాలు జరుపుకుంటారు. అనంతరం దేవరుల సమేత శ్రీవారిని ఆలయ పడమర దిక్కున ఉన్న బృగ తీర్థం వరకు ఊరేగిస్తారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ బృగ తీర్థంలో శ్రీ చక్ర సా ్నానం, అభిషేకాలు నిర్వహించిన అనంతరం తిరువీధుల గుండా ఆలయ ప్రవేశం గావిస్తారు. అనంతరం ప్రధాన ద్వారాలు మూసివేసి అన్ని రకాల దర్శనలు రద్దు చేస్తారు. పునఃదర్శనం శుక్రవారం ఉదయమే..!

# పవిత్ర రంజాన్ సందర్భంగా ప్రజావేదికలో ఘనంగా ఇఫ్తార్ విందు

- వేలాదిగా హాజరైన ముస్లిం సోదరులు - ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అమిలినేని







రంజాన్ ప్రేమ విందులో వడ్డిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు,ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, మార్చి 11 ప్రభాతవార్త**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కళ్యాణదుర్గం ప్రజావేదికలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు నియోజకవర్గం నలుమూలల నుంచి వేలా దిగా ముస్లిం, మైనార్టీ సోదరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని ముస్లిం సోదర, సోదరీమణులకు అలాగే నియో జకవర్గ ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లా కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అల్లా దీవెనలతో మంచి వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే అల్లా దీవెనలతో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు రాయుడు నాయకత్వంలో బీటీపీ ప్రాజెక్టు పనులు పూర్తి చేసి 114 చెరువులకు కాకుండా 143 చెరువులకు నీరందించనున్నట్లు చెప్పడం ఆనందంగా ఉంద న్నారు. హార్టికల్చర్ హబ్‌గా ఉన్న ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు అందించి సస్యశ్యామలం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చొరవతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇఫ్తార్ విందుకు తరలివచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. 2007 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడంతో పాటు మహిళలకు చీరలు, రంజాన్ కానుకలు అందిస్తున్నామని చెప్పారు. తాము వ్యాపారం ప్రారంభించిన నాటి నుంచే సంపాదనలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. పూర్తిగా వెనుకబడిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి అహర్నిశలు కృషి చేస్తామని, ఆగిపోయిన ప్రతి పనిని తిరిగి ప్రారంభించి పూర్తి చేసి కళ్యాణదుర్గం నియోజక వర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చుతా మని ఎమ్మెల్యే అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో ఐదేళ్ల పాటు బీటీపీ ప్రాజెక్ట్ మాత్రమే కాకుండా పేరూరు ప్రాజెక్ట్, పోలవరం వంటి అనేక ప్రాజెక్టులు నిలిచిపోయాయని విమర్శించారు. ఇప్పుడు తమపై కాంట్రాక్టర్ ఆరోపణలు చేస్తున్నవారు, అప్పట్లో అదే కాంట్రాక్టర్ ఉన్న పేరూరు ప్రాజెక్ట్ పనులు ఎందుకు ఆపేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

- దశాబ్దాలుగా తిష్ట వేసిన సమస్యకు పరిష్కారం! ఎమ్మెల్యే కాలవ



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే,టిడిపి నాయకులు

**రాయదుర్గం మార్చి 11 ప్రభాతవార్త**

పట్టణంలో దశాబ్దాల కాలంగా పరిష్కారం కాని కీలకమైన సమస్యలను తీర్చే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద కొత్తగా నిర్మించిన రోడ్డును బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జనసమర్థం అధికంగా ఉండే కాయగూరల మార్కెట్ చుట్టూ రూ.32లక్షలు ఖర్చుపెట్టి మంచి రోడ్డు నిర్మించామన్నారు. స్థానికంగా కొందరు నిర్మాణాలు చేసుకున్నప్పటికీ ప్రజల సౌకర్యార్థం ఆక్రమణల తొలగింపునకు పెద్ద మనసుతో సహకరించడం పట్ల వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. నిత్యం రద్దీగా ఉండే ప్రధాని రహదారి పక్కనే ఉన్న మార్కె ట్‌కు వచ్చి వెళ్లడానికి ప్రజలు ఇదివరలో అనేక ఇబ్బందులు పడేవారన్నారు. ఆరు అడుగుల మేర రోడ్డును విస్తరిస్తూ కొత్త రోడ్డు వేయడంతో నేడు చాలా ఉపయోగకరంగా ఉందన్నారు. స్థానికంగా వాహనాలు నిలుపుకోవడానికి అనువైన పార్కింగ్ స్థలం, అవసరమైన ఇతరత్రా ఏర్పాట్లు చేయించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణంలో గడచిన 20 నెలల్లో ప్రజ ల మౌలిక అవసరాల కోసం ప్రభుత్వం రూ. తొమ్మిది కోట్ల వ్యయంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా సిసి రోడ్లు, కాలనీలో అంతర్గత రహ దారులు, మురికి కాలు వలు, తాగునీటి సమ స్యల పరిష్కారానికి అధిక ప్రాధా న్యత కల్పించామన్నారు. రా బోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామ న్నారు. అభివృద్ధి చెందిన పట్ట ణాలతో సమానంగా రాయ దుర్గాన్ని తీర్చిదిద్దా లన్నదే తమ ముందున్న లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, మాజీ కౌన్సిలర్లు గాజుల వెంకటేశులు, కార్పొరే షన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషో త్తం, మాజీ డైరెక్టర్ నాటకశాల హనుమంతు, కడ్డిపూడి మహ బూబ్ బాషా, పూజారి శివ, బేకరీ తిప్పేస్వమి, కరెన్న, వై.వెంకటేశులు, వేణు, ప్రశాం తి, బండి భారతి, సంపత్ కు మారి,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రితో కలిసి విందులో పాల్గొన్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ



సహచర ఎంపిలతో కలిసి విందు కార్యక్రమంలో ఎంపి అంబికా లక్ష్మినారాయణ



కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి నారాలోకేష్‌తో ఎంపి అంబికా లక్ష్మినారాయణ

**అనంతపురం, మార్చి 11 ప్రభాతవార్త బ్యూరో**

న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుని తన నివాసంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ విందు కార్యక్రమంలో అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, ఎన్డీఏ కూటమికి చెందిన సహచర ఎంపీలతో కలిసి పాల్గొని పలు విషయాలపై స్నేహ పూర్వకంగా చర్చించి నట్లు ఎంపి అంబికా లక్ష్మినారాయణ తెలియ జేశారు.

# ముఖ్యమంత్రితో కలెక్టర్ల కాన్ఫరెన్స్ నందు పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**శ్రీ సత్యసాయి జిల్లా, మార్చి 11, ప్రభాతవార్త ప్రతినిధి**

ఈనెల 11,12 వ తేదీలలో అమరావతి రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్న 6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో మొదటి రోజు బుధవారం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పాల్గొని పలు అభివృద్ధి అంశాలను చర్చించారు. ముఖ్యంగా శ్రీ సత్యసాయి జిల్లాలో రూ. 3,369 కోట్లతో అభివృద్ధి పనులతో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళికలను సిద్ధం చేసింది. రవాణ, రైల్వే కనెక్టివిటీ క్రింద ముద్దనూరు పులివెందుల ప్రశాంతి రైల్వే స్టేషన్ వరకు కొత్త రైల్వే లైన్ నిర్మాణంతో బెంగళూరుకు ప్రయాణ దూరం 102 కిలోమీటర్లు తగ్గనుంది. ఇది జిల్లా వాణిజ్య రంగానికి భారీ ఊరటనిస్తుంది. రూ. 3,369 కోట్లతో 101 కిలోమీటర్ల మేర 5 జాతీయ రహదారి ప్రాజెక్టులు కొన సాగుతున్నాయి. పెండింగ్‌లో ఉన్న 32.74 హెక్టార్ల భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని యంత్రాంగం నిర్ణయించింది. లెవల్ క్రాసింగ్‌లలో జిల్లాలో ప్రతిపాదించిన 17 ఆర్ఓబి/ఆర్ యు బి పనులలో ఇప్పటికే 7 మంజూరు కాగా, మిగిలిన 10 మంజూరు దశలో ఉన్నాయి. సాగునీటి పారుదల మెరు గుపడటంతో పశుగ్రాసం, ఉద్యాన పంటల సాగు పెరిగింది. పాడి రైతుల ఆదాయం నెలకు రూ. 10,000 నుండి రూ. 22,000కు పెరిగినట్లు నివేదికలో వెల్లడించారు. పిజిఆర్ఎస్ వినతుల పరిష్కారంలో గత రెండు నెలల్లో అందిన 8,247 ఫిర్యాదుల పరిష్కారం పట్ల 91 మంది ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర ప్రాయోజిత పథకాల (సి ఎస్ ఎస్) కింద కేటాయించిన రూ. 407.95 కోట్లలో ఇప్పటికే 82 (రూ. 336.56 కోట్లు) నిధులు ఖర్చు చేశారు. 31 రంగాలలో నైపుణ్యాభివృద్ధికి గాను 5,340 మంది యువతకు స్కిల్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించి శిక్షణకు సిద్ధం చేశారు. భూసేకరణ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తోందనీ కలెక్టర్ వివరించారు.

# ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఎ. లైసెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ

# ఏప్రిల్ 10న ఉమ్మడి అనంతపురం జిల్లా బంద్‌కు సిపిఐ పిలుపు

**పార్లమెంటు సమావేశాలు ముగిసేలోగా ఎఫ్‌సిఆర్ఎ లైసెన్సీ ఇవ్వకపోతే ఉద్యమం తప్పదు**

- ఉద్యమానికి ఊపిరిస్తున్న నేతల ప్రకటనలు - కుందుర్పిలో పోస్ట్ కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టిన వైసిపి నేతలు



ఫెర్రర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైసీపీ నేతలు

**అనంతపురం మార్చి 11(ప్రభాత వార్త బ్యూరో)**

పాలక ప్రభుత్వాలకు దీటుగా అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో దశాబ్దాలు కాలం నుంచి సేవలందిస్తున్న ప్రముఖ స్వచ్ఛత సంస్థ ఆర్డిటికి ఎఫ్.సీ.ఆర్.ఏ లైసెన్స్ రెన్యువల్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 10న ఉమ్మడి అనంతపురం జిల్లా బందుకు సిపిఐ పార్టీ పిలుపునిచ్చింది.. ఈ సంఘటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే వైసిపి పార్టీ కూడా పార్లమెంటు సమావేశాలు ముగిసే లోగా ఆర్ డి టి కి ఎఫ్ సి ఆర్ ఏ లైసెన్సీ ఇవ్వకపోతే ప్రభుత్వ కార్యకలాపాలను స్తంభింప చేస్తామని హెచ్చరిక చేసిన విషయం తెలిసిందే. మంగళవారం కళ్యాణ్ దుర్గం నియోజకవర్గం కుందుర్పిలో పోస్ట్ కార్డు ఉద్యమాన్ని వైసీపీ ప్రారంభించిన సందర్భంగా వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంతరామిరెడ్డి, ఇతర వైసీపీ సమన్వయకర్తలు తమ ప్రసంగాల్లో ఆర్డిటి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎవరిస్తున్న తీరుపై తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సిపిఐ కూడా ఘాటుగా స్పందించింది. బుధవారం సిపిఐ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి జగదీష్ మీడియాతో మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో పేద ప్రజలకు ఆర్డిటి సంస్థ ఆక్సిజన్ లాంటిదని, ఆ ద్యూటీకి ఎఫ్ సి ఆర్ ఎ లైసెన్స్ విలువలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. దశాబ్దాలుగా విద్య, వైద్యం, క్రీడలు, గ్రామీణాభివృద్ధి, రైతులకు వాటర్‌షెడ్లు, పేదలకు గృహ నిర్మాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్ఏ అకౌంట్ రెన్యువల్‌ను నిలిపివేయడం వల్ల విదేశాల నుంచి వచ్చే నిధులు పూర్తిగా ఆగిపోయాయని ఆయన విమర్శించారు. ఈ పరిణామాల కారణంగా ఆర్డిటి నిర్వహిస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికే సంస్థలో పనిచేస్తున్న సుమారు వందలాది మంది సిబ్బందికి వేతనాలు చెల్లించలేక ఉద్యోగాల నుంచి తొలగించాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. అలాగే స్టేడియాలు, వైద్యసేవలు వంటి అనేక సంస్థలు మూతపడే ప్రమాదం నెలకొన్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్డిటికి నిధులు అందకపోవడంతో సంస్థ ఆస్తులను విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఈ మేరకు పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం కూడా పరిస్థితి తీవ్రతను చూపిస్తోందన్నారు. పత్రికలలో వెలువడిన ప్రకటనను మీడియా ముందు ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, ముఖ్యమంత్రి కేంద్ర హోంశాఖ దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎఫ్‌సీఆర్ఏ అకౌంట్ రెన్యువల్ జరగకపోవడం విచారకరమని జగదీష్ విమర్శించారు. ఈ పరిస్థితి కొనసాగితే ఆర్డిటి సంస్థ దేశాన్ని వదిలి ఇతర దేశాల్లో సేవలు అందించే పరిస్థితి కూడా తలెత్తవచ్చని ఆయన హెచ్చరించారు. ఆర్డిటి సంస్థను కాపాడుకోవడం రాజకీయాలకు అతీతమైన ప్రజా ఉద్యమంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏప్రిల్ 10న స్వచ్ఛంద బంద్ నిర్వహించేందుకు సిపిఐ ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు. ఈ బంద్‌కు రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజాసంఘాలు, ఆర్డిటి లబ్ధిదారులు, సామాజిక సంస్థలు అందరూ మద్దతు ఇవ్వాలని జగదీష్ పిలుపునిచ్చారు. ఆర్డిటి పరిరక్షణ కోసం సమిష్టిగా ఉద్యమ బాట పట్టాలని ఆయన కోరారు.



మీడియాతో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి జగదీష్

# రెండోరోజు కొనసాగిన ఏసీబీ తనిఖీలు





భవన నిర్మాణాలను పరిశీలిస్తున్న ఏసీబీ డిఎస్పీ ప్రసాద్‌రెడ్డి బృందం

**అనంతపురం, మార్చి 11, ప్రభాతవార్త**

నగరంలోని పలు నిర్మాణాలను ఏసీబీ అధికారులు రికార్డుల మేరకు చేపడుతున్నారా లేదా అన్న కోణంలో పలు భవనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. బుధవారం ఏసీబీ డిఎస్పీ ప్రసాద్‌రెడ్డి, సిఐ హమీద్‌ఖాన్ ఆధ్వర్యంలో బృందాలుగా విడిపోయి రికార్డుల మేరకు భవనాలను పరిశీలించారు. ఈ పరిశీలనలో ప్రధానంగా తీసుకున్న అనుమతుల మేరకు నిర్మాణాలు సాగుతున్నాయా లేదా అతిక్రమించారా, ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజులు చెల్లించారా అన్న కోణంలో లోతైన దర్యాప్తు చేశారు. బస్టాండ్ నుండి గుత్తిరోడ్డుకు వెళ్ళేదారిలోని భవనాలను, సప్తగిరి నుండి శ్రీకంఠం వెళ్ళే మార్గంలోని పలు భవనాలను అధికారులు పరిశీలించారు.

# కూటమి పాలన మాటల గారడే

- యర్రపల్లి గ్రామంలో కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమం
- ఫ్రీ కరెంట్ ఏది, కొత్త పెన్షన్లు ఏవి, హౌసింగ్ ఏది
- ప్రజలతో మమేకమైన మాజీమంత్రి, జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్



గ్రామ వీధుల్లో పర్యటిస్తున్న మాజీమంత్రి



ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న పార్టీ జిల్లా అధ్యక్షురాలు

**గోరంట్ల మార్చి 11 ప్రభాతవార్త**

గోరంట్ల మండల కేంద్రంలోని నార్సింపల్లి పంచాయతీ యర్రపల్లి గ్రామం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి గడపగడపకు వెళ్లి ప్రతి ఒక్కరిని పలకరిస్తూ, నాడు జగనన్న ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజలకు ఏ లోటు లేకుండా ప్రతి కుటుంబానికి ప్రతి ఏడాది సంక్షేమ పథకాలు అందించామని గుర్తు చేశారు, ఇప్పుడున్న ఈ కూటమి ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి మభ్య పెట్టే విధంగా లేనిపోని హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత ప్రజలను తీవ్రంగా అన్యాయం చేశారని మాజీ మంత్రివర్యులు, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదని అందుకు నిరసనమే ఒక్క పింఛను కూడా మంజూరు కాకపోవడం, పేదలకు పక్కా గృహాలు లేకపోవడం, చేనేత కార్మికులకు ఇచ్చిన ఉచిత కరెంటు హామీ గాలికి వదిలేసారని ఇలా చెప్పుకుంటూ పోతే ప్రజలకు మోసం చేసింది తప్ప అభివృద్ధి శూన్యమని ఆమె తీవ్ర స్థాయిలో ప్రభుత్వంపై విమర్శలకుపించారు. కూటమి ప్రభుత్వ పాలన మాటలి గారడితోనే దాదాపు రెండు సంవత్సరాల పాలన పూర్తి చేస్తోందని వచ్చేస్తానికి ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని ఆమె జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో చరణ్ రెడ్డి, మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర, జిల్లా ఉపాధ్యక్షులు రఘురామిరెడ్డి,పట్టణ ఉపసర్పంచ్ రాజారెడ్డి, మాజీ ఎంపీపీ ఫక్రుద్దీన్, పోతుల రామకృష్ణారెడ్డి, బూదిలి శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, కమ్మవారిపల్లి రంగారెడ్డి వానవోలు నారాయణ, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 14 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు క్యాన్సర్ వ్యాక్సిన్ ప్రారంభం



వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మార్చి 11 ప్రభాతవార్త



బాలింతను పరామర్శిస్తున్న జడ్పిటిసి

బ్రహ్మసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనందు వైద్యాధికారి డాక్టర్ అఫ్ తాబ్ ఆధ్వర్యంలో బుధవారం హెచ్పీవీ వ్యాక్సిన్ ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి జెడ్పిటిసి ప్రభావతమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో వైద్యాధికారి మాట్లాడుతూ గత నెల ఫిబ్రవరి 28వ తారీఖున ప్రధానమంత్రి మోడీ అజ్మీర్లోను మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజయనగరంలో హెచ్పీవీ వ్యాక్సిన్ ప్రారంభోత్సవం చేశారని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జిల్లా కలెక్టర్ డిఎంఅండ్ హెచ్ ఓ ఆదేశాల మేరకు నేటి నుండి జిల్లాలో వ్యాక్సిన్ వేస్తున్నామని తెలిపారు. 14 ఏళ్ల బాలికలకు తల్లిదండ్రుల సమ్మతితో హెచ్పీవీ వాక్సిన్ వేస్తున్నామని ఈ టీకా వల్ల గర్భాశయముఖ ద్వారా క్యాన్సర్ నివారించవచ్చునని తెలిపారు. మండలం మొత్తం 436 మంది బాలికలు ఉండగా 73 మంది బాలికలకు వ్యాక్సిన్ వేసినట్లు ఆయన తెలియజేశారు. గురువారం వేపులపర్తి సంతే కొండాపురం బ్రహ్మసముద్రం కేజీబీవీ గురుకుల పాఠశాల బాలికలకు వ్యాక్సిన్ వేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం జడ్పిటిసి ప్రభావతమ్మ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన బాలింతను పరామర్శించి అక్కడి వసతులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్ పీహెచ్ఎన్ ఆదిభయమ్మ సూపర్వైజర్ రామలక్ష్మి వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేపాక్షి హెచ్.పీ గ్యాస్ గోడౌన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్

## బ్లాక్ మార్కెట్కు సిలిండర్లు తరలిస్తే కఠిన చర్యలు తాహసిల్దార్ సౌజన్య లక్ష్మి



గ్యాస్ గోడౌన్‌లో సిలిండర్లను పరిశీలిస్తున్న తహసిల్దార్

లేపాక్షి, మార్చి 11 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షి హెచ్ పి గ్యాస్ గోడౌను తాసిల్దార్ సౌజన్య లక్ష్మి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిలిండర్ల స్టాక్ ను పరిశీలించారు. అనంతరం తాహసిల్దార్ మాట్లాడుతూ గ్యాస్ వినియోగదారులకు క్రమం తప్పక 25 రోజులకు ఒక సిలిండర్ ను సరఫరా చేయాలని ఆదేశించారు. వినియోగదారులకు సరిపడా స్టాక్ ను గౌడన్ లో స్టాక్ ఉంచాలని పేర్కొన్నారు. సిలిండర్ల సరఫరాలో అవకతవకలకు పాల్పడరాదని సూచించారు గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్కు తరలిస్తే కఠిన చర్యలు తప్పు అన్నారు. క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. హాస్టల్లో , రెసిడెన్సి పాఠశాలలకు అవసరమైన సిలిండర్లను పంపిణీ చేయాలని సూచించారు. డొమెస్టిక్ సిలిండర్లను ప్రైవేట్ హోటలులకు అధిక ధరలకు విక్రయిస్తే క్రిమినల్ కేసులు తప్పవాని హెచ్చరించారు. వినియోగదారులు 25 రోజులకు ఒకసారి మాత్రమే సిలిండర్లను బుక్ చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# భైరసముద్రంలో ఘనంగా మారెమ్మ జాతర

## విగ్రహ ప్రతిష్టకు 5000 రూపాయలు విరాళం ఇచ్చిన మండల పార్టీ అధ్యక్షులు పాలబండ్ల శ్రీరాములు

బ్రహ్మసముద్రం మార్చి 11 ప్రభాతవార్త



విరాళమందిస్తున్న కన్వీనర్

మండలపరిధిలోని భైరసముద్రం గ్రామం నందు వెలసిన మారమ్మ దేవత విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకలో తెలుగుదేశం పార్టీ బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని. ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పాలబండ్ల శ్రీరాములు తన ఉదారతను చాటుకున్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా, తనవంతు సహాయంగా 5000 రూపాయల నగదును విరాళంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఆలయాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామస్తులు శ్రీరాములు సేవా దృక్పథాన్ని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూలచెర్ల అప్రోచ్ రోడ్డు పూర్తి

కనేకల్ మార్చి 11 ప్రభాతవార్త



రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు చొరవతో కనేకల్ మండలంలోని పూలచెర్ల గ్రామ అప్రోచ్ రోడ్డుకు తారు వేయడం పూర్తి కావడంతో స్థానిక ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వ కాలంలో ప్రారంభమైన ఈ రోడ్డు పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో గ్రామస్తులు ఎన్నాళ్లుగానో మట్టి, కంకర దుమ్ముతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటీవల పనులను మళ్లీ ప్రారంభించి వేగంగా పూర్తి చేయడంతో గ్రామ ప్రజలకు పెద్ద ఊరట లభించింది. రహదారి సక్రమంగా పూర్తి కావడంతో గ్రామానికి రాకపోకలు సులభమయ్యాయని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో ఆయన చూపుతున్న చొరవ ప్రశంసనీయమని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్‌పై అవగాహన

## - విద్యార్థినీలకు హెచ్‌పివి వాక్సిన్

బెలుగుప్ప, మార్చి 11 ప్రభాతవార్త



బాలికలకు వాక్సిన్ వేస్తున్న దృశ్యం

14 సంవత్సరముల బాలికలు అందరికీ క్యాన్సర్ నివారణలో భాగంగా హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పివి) వ్యాక్సినేషన్ గర్భాశయ ముఖ క్యాన్సర్ టీకా కార్యక్రమము నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.ప్రియాంక, శ్రీనివాస విద్యానికేతన్ ప్రిన్సిపల్ సుమ, డిప్యూటీ ఎంపీడీవో ఏకాంబరయ్య, హెచ్‌పివి వాక్సిన్‌ను ప్రారంభించారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ.. గర్భాశయ ముఖ క్యాన్సర్‌ను నివారించడానికి 14 సంవత్సరాల బాలికలు అందరూ వ్యాక్సినేషన్ చేయించుకోవాలన్నారు. బుధవారం కేజీబీవీ బాలికలు, జడ్పిహెచ్ఎస్ బాలికలు, శ్రీనివాస విద్యానికేతన్ బాలికలకు హెచ్‌పివి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ తర్వాత వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందన్నారు. బెలుగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 సంవత్సరాల బాలికలకు టార్గెట్ 210కి గాను బుధవారం 40 మంది బాలికలకు హెచ్‌పివి వాక్సిన్ వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్, సూపర్వైజర్స్ కే.వెంకటరమణ, పద్మావతి, సరోజమ్మ, రాంబాబు, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిఎస్, ఆశావర్కర్స్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బెలుగుప్పలో పప్పు సెనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం

బెలుగుప్ప, మార్చి 11 ప్రభాతవార్త



పప్పు సెనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో ఏపీ మార్క్ఫెడ్ వారి ఆధ్వర్యంలో బుధవారం పప్పు సెనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పెద్దన్న, సింగిల్ విండో చైర్మన్ కంచి రాముడు, మండల నాయకులు మల్లికార్జున, మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్ మాట్లాడుతూ.. క్వింటాలుకు రూ.5875ధరకు పప్పు శనగలను కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రైతులు ముందుగా వారి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకున్న రైతు మొబైల్‌కు కొనుగోలు చేసే పంట వివరములు అందిన పిమ్మట పంటను తీసుకురావాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన నగదు రైతుల బ్యాంకు ఖాతాలోకి వారం నుంచి పది రోజుల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసి పప్పు సెనగ విత్తనాలలో తేమశాతం 14 లోపల ఉండాలని, ఇతర వ్యర్థ పదార్థాలు 1శాతంలోపు, ఇతర గింజలు 3శాతం లోపు, దెబ్బతిన్న గింజలు 3 శాతంలోపు, ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మార్క్ఫెడ్ సిబ్బంది చెన్నకేశవులు, వెంకటరామిరెడ్డి వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# జగన్‌ను కలిసిన బిటిపి గోవిందు

గుమ్మఘట్ట మార్చి 11 ప్రభాతవార్త



మాజీ సిఎం జగన్‌తో బిటిపి గోవిందు

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకముగా కలిసిన వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు ఈ సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విషయాలను అడిగి తెలుసుకున్నారు పార్టీ బలోపేతానికి ఐక్యత కలిగి పని చేయాలని కోరారు వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ని గొప్ప మెజారిటీతో గెలిపించాలని అదేవిధంగా రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి క్షేమాలు అడుగు తెలుసుకున్నట్లు ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గోవిందు తెలిపారు.

# రెండు రోజుల పరాక్ శిక్షణ కార్యక్రమాలు..




శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డిసి ఇబి సెక్రెటరీ గోపాల్

కొత్తచెరువు మార్చ్ 11 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రెండు రోజులు పాటు పోస్ట్ పరాక్ రాష్ట్రీయ న ర్వేక్షన్ 2024 జిల్లా శిక్షణ కార్యక్రమంలో రెండు రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని డిసిఇబి సెక్రెటరీ గోపాల్ తెలిపారు సత్యసాయి జిల్లాలోని 32 మండలాల మండల విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్స్, హెడ్మాస్టర్స్, ఎస్జిటిలు ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమాన్ని డిఇఓ జి.కృష్ణప్ప ప్రారంభించారు రెండు రోజులుపాటు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు హోలిస్టిక్ డెవలప్మెంట్‌లో భాగంగా ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఏఎంఓ కోనంకి చంద్రశేఖర్, ఆర్‌పిలుగా కే.సునీల్ కుమార్, పి మహేష్ చంద్రమోహన్ రెడ్డి, క్రాంతి రాజులు వ్యవహరించారు.

# 6వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

## -ఉరవకొండ కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎం.ధనలక్ష్మి



విలేఖరులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఎం.ధనలక్ష్మి

ఉరవకొండ, మార్చి 11 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో (కేజీబీవీ) 2026-27 విద్యాసంవత్సరానికి 6వ తరగతి, 11వ తరగతిలో (ఇంటర్) ప్రవేశాల కోసం అర్హత కల్గినవారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విద్యాలయం ప్రిన్సిపాల్ ఎం.ధనలక్ష్మి సూచించారు. బుధవారం ప్రిన్సిపాల్ స్థానిక విలేఖరులతో మాట్లాడారు. 6వ తరగతిలో 40 సీట్లు, 11వ తరగతి ఎంపీహెచ్‌డబ్ల్యూలో (ఎఫ్) 40 సీట్లు ఉన్నాయన్నారు. దరఖాస్తులను ఈనెల 12వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు హెచ్‌టిటిపిఎస్://ఎపికెజిబివి.ఎపిసిఎఫ్ఎస్ఎస్ఐఎన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనాథలు, బడిబయటి పిల్లలు, బడి మానేసిన వారు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బీపీఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎం.ధనలక్ష్మి వివరించారు.

# తెలుగు యువత అధ్యక్షుడుగా మంజునాథ్

హిందూపురం

మార్చి 11 ప్రభాతవార్త



బాలయ్యతో మంజునాథ్

తెలుగు యువత హిందూపురం నియోజకవర్గ అధ్యక్షులుగా పూలకుంట సర్పంచ్ మంజునాథ్ ను నియమిస్తూ ఆ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. పూలకుంట సర్పంచ్‌గా పని చేస్తూ సమర్థవంతమైన యువ నేతగా గుర్తింపు పొందిన మంజునాథ్‌కు నియోజకవర్గస్థాయి పదవి లభించడంపై టిడిపి శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా మంజునాథ్ మాట్లాడుతూ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సరిగా ఐదేళ్ల క్రితం గుర్తించి నాకు సర్పంచ్ పదవి ఇచ్చారు. ఆ పదవితో పంచాయతీ ప్రజల శ్రేయస్సు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశానన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అప్పటి వైసిపి ప్రభుత్వం వ్యతిరేకంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని గత ఏడాది టిడిపి కోఆర్డినేటర్ గా అవకాశం ఇచ్చిన తనకు ఇప్పుడు ఈ పదవి లభించడంపై ఎమ్మెల్యే కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర శ్రీనివాసరావు బాలాజీ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాధ్యతతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయండి

## కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య పిలుపు

కళ్యాణదుర్గం, మార్చి 11 ప్రభాతవార్త



కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించనున్నట్లు కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు కళ్యాణదుర్గంలోని వైసీపీ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఐదు మండలాల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, యూత్ కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, అలాగే పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. పార్టీస్థాపన దినోత్సవాన్ని విజయవంతంచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఇద్దరు అంతరాష్ట్ర దొంగలు అరెస్టు

హిందూపురం టౌన్ మార్చి 11 ప్రభాతవార్త



స్వాధీనం చేసుకున్న బంగారం చూపుతున్న పోలీసులు

హిందూపురం మండల పరిధిలోని గత ఏడాది జరిగిన దోపిడీ కేసులో ఇద్దరు అంతరాష్ట్ర దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. కేసుకు సంబంధించి బుధవారం హిందూపురం డిఎస్పి కేవీ మహేష్ అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గత ఏడాది జూలైలో హిందూపురం అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాద్రి లేఔట్స్‌లో జరిగిన దోపిడీ కేసులో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికిచెందిన పఠాన్‌హైదర్‌అలీ, ఇమ్రాన్‌అలీఖాన్ అనే ఇద్దరు అంతరాష్ట్ర దొంగలను అరెస్టుచేసినట్లు తెలిపారు. వీరినుంచి అయిదు తులాల బంగారం ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ డీఎస్పీ తెలిపారు, ఇదే కేసులో గతంలో ముగ్గురిని అరెస్టు చేసినట్లు పాత కేసులు చేదించే చర్యల్లో భాగంగా వీరిని అరెస్ట్ చేసినట్టు డీఎస్పీ వివరించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు హిందూపురం డిఎస్పి మహేష్ ఆధ్వర్యంలో రూరల్ సీఐ చంద్ర ఆంజనేయులు ఎస్సై ముని ప్రతాప్, చిలమత్తూరు ఎస్సై మునీర్ అహ్మద్, క్రైమ్ సిబ్బంది ఈ కేసును చేదించారు. చాకచక్యంగా వ్యవహరించి దొంగలను అరెస్టు చేసిన పోలీసు అధికారులు సిబ్బందిని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించారు. దొంగతనాలకు పాల్పడే వారిని ఎక్కడ ఉన్న పట్టుకుని చట్టం ముందు నిలబెడతామని డిఎస్పీ హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐ ఆంజనేయులు, సిఐ కరి, సిఐ రాజగోపాల్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# హత్య కేసు ముద్దాయి అరెస్ట్

హిందూపురం టౌన్ మార్చి 11 ప్రభాతవార్త



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

హిందూపురం రూరల్ మండలం తూముకుంట చెక్పోస్ట్ సమీపంలో గోల్లాపురం గ్రామానికి చెందిన ప్రసన్నకుమార్ హత్య కేసులో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన పాపున మాలిక్ అలియాస్ బోనీ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించి బుధవారం హిందూపురం డిఎస్పి కెవి మహేష్ అప్ గ్రేడ్ పోలీస్స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రసన్నకుమార్ భార్య పవిత్ర తన ప్రియుడు రిషబ్ మిట్టల్ అతని స్నేహితులతో కలిసి అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడనే కారణంతో తన భర్త ప్రసన్నకుమార్ను హత్య చేయించినట్లు విచారణలో తేలింది, ఈ కేసులో పరారీలో ఉన్న బోనీనీ పోలీసులు తాజాగా అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించినది డిఎస్పి తెలిపారు. ఇప్పటివరకు ఈ కేసులో మొత్తం ఐదు మంది ముద్దాయిలను అరెస్టు చేసినట్లు తెలిపారు. నేరస్తులను ఎంత కాలమైనా వదిలిపెట్టేది లేదని చట్టం ముందు నిలబెడతామని డిఎస్పి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో హిందూపురం సిఐలు రాజగోపాల్ నాయుడు, కరీం, ఆంజనేయులు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కంబదూరు, మార్చి 11, ప్రభాతవార్త




పట్టుకున్న ఇసుక ట్రాక్టర్ వద్ద ఎస్సై లోకేష్

కంబదూరు మండలం చెన్నంపల్లి వంకలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను బుధవారం పోలీసులు పట్టుకున్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండడంతో ఒక ట్రాక్టర్ పై కేసు నమోదు చేసుకుని సీజ్ చేశామని ఎస్సై లోకేష్ తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

# కావూరి సాంబశివరావు మరణం రాజకీయ రంగానికి తీరని లోటు

## -కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

ఉరవకొండ, మార్చి 11 ప్రభాతవార్త



డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు కావూరి సాంబశివరావు మరణం రాజకీయ రంగానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ కావూరి వ ం ం ణ ం ా ు సంతాపం ప్రకటించారు. వై.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన నేతల్లో ఒకరిగా కావూరి సాంబశివరావు గుర్తింపు పొందారన్నారు. ఐదు సార్లు ఎంపీగా గెలిచిన ఆయన మన్మోహన్‌సింగ్ కేబినేట్‌లో మంత్రిగా పనిచేశారన్నారు. ఆయన కుటుంబానికి ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కావూరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానన్నారు.

# ఆడపిల్ల పై వివక్షత తగ్గిద్దాం విద్యను పెంచుదాం

## గోరంట్ల లో భేటీ బచావో - బేటీ పడావో" కార్యక్రమం ఐదు కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన సూపర్వైజర్ నాగరాణి.

గోరంట్ల మార్చి 11 ప్రభాత వార్త



అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం 20 రోజుల కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ డాక్టర్ శాంతలక్ష్మి ఆదేశానుసారం ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో గోరంట్ల పట్టణంలోని రాజీవ్ కాలనీ, ముస్లిం ఏరియా, చౌడేశ్వరి కాలనీ, గోరంట్ల 1 , శివాలయం వీధి అంగన్వాడి కేంద్రాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించి ఈరోజు అంశం లో భాగంగ భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఆడబిడ్డను కాపాడటం మరియు చదివించడం. మన సమాజంలో ఒకప్పుడు ఆడపిల్ల పుట్టిందంటే కొందరు బాధపడే పరిస్థితి ఉండేది. కానీ నిజానికి ఆడపిల్ల ఒక కుటుంబానికి వెలుగు, సమాజానికి శక్తి. ఒక అమ్మాయి చదివితే ఒక కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుంది అని మన పెద్దలు చెప్పారు. బేటీ బచావో – బేటీ పడావో" కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిన ప్రధాన కారణాలు: ఆడపిల్లల పట్ల వివక్ష తగ్గించడం. బాలికల విద్యను ప్రోత్సహించడం. బాల్య వివాహాలను నివారించడం. సమాన హక్కులు కల్పించడం. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి ఒక సందేశం ఇస్తున్నారు: ఆడపిల్లను కాపాడండి. ఆడపిల్లను చదివించండి. ఆడపిల్లకు సమాన అవకాశాలు ఇవ్వండి. ఈరోజు మన దేశంలో చాలామంది మహిళలు డాక్టర్లు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, నాయకులుగా ఎదుగుతున్నారు. ఇది విద్య వల్లే సాధ్యమైంది. ఒక అమ్మాయి చదివితే: ఆమె తన జీవితాన్ని స్వయం గా నిర్మించుకుంటుంది కుటుంబాన్ని బాగా చూసుకుంటుంది సమాజానికి ఆదర్శంగా నిలుస్తుంది కాబట్టి మనందరం కలిసి ఒక మాట చెప్పాలి: "ఆడపిల్ల బలహీనురాలు కాదు.. ఆమె శక్తి!" "బేటీ బచావో–బేటీపడావో" మనఅందరిబాధ్యత. చివరిగా నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే – ప్రతి ఇంట్లో ఆడపిల్ల పుట్టినప్పుడు ఆనందంగా స్వాగతిద్దాం ప్రతి ఆడపిల్లను చదివించి గొప్ప స్థాయికి తీసుకెళ్లదాం అప్పుడు మాత్రమే మన సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుంది. ఈ కార్యక్రమంలో రాజీవ్ కాలనీ లోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి , మహిళా సంరక్షణకార్యదర్శి కాంచన, అంగన్వాడి కార్యకర్తలు మనోహరమ్మ, లక్ష్మి, జ్యోతి, నిర్మల, గంగరత్న, గాయత్రి, నూర్జహాన్ పాల్గొన్నారు.

# ఉపాధిహామీ 19వ విడత సామాజిక తనిఖీ

బెలుగుప్ప, మార్చి 11 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఉపాధిహామీ సామాజిక తనిఖీలో భాగంగా జిల్లా పిడి సలీమ్‌బాషా, అదనపు అధికారి సుధాకర్‌రెడ్డి, జిల్లా నిఘా అధికారులు శ్రీనివాసులు, పర్వేజ్ బాషా, ఎంపిపి పెద్దన్న, ఎంపిడిఓ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో 19 పంచాయితీలకు సంబంధించిన ఉపాధి పనుల తనిఖీలో భాగంగా రూ.52,501 రికవరీ చేయాలని, 67,500 రూపాయలు ఉపాధికి సంబంధించిన టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్ల నిర్లక్ష్యం వల్ల మొత్తాన్ని కూడా చెల్లించాలని మండలంలో పని చేస్తున్న అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, మండల కన్వీనర్ సునీల్, ఆవులన్న సర్పంచు రామ్మోహన్ చౌదరి, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ పై కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

## తహసీల్దార్ హసీనా సుల్తానా




సమావేశం లో మాట్లాడుతున్న తహసీల్దార్ హసీనా సుల్తానా

పరిగి మార్చి 11ప్రభాత వార్త

శ్రీసత్య సాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల తహసీల్దార్ హసీనాసుల్తానా, వీ ఆర్ ఓ ల సమావేశం ఏర్పాటు చేసి గృహ అవసరాల వంట గ్యాస్ సిలిండర్ల పై విధి విధానాలు తెలియజేశారు, ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్యాస్ డీలర్స్ అందరికి, గృహ సిలేండర్ కొరత రాకుండా నిల్వలు తగినంతగా ఉండేలా చూసువాలని వంటగ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని తెలియజేశారు ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ లో సిలిండర్లు అమ్మాలని చూస్తే వారి మీద నిత్యావసరాల చట్టం 1955 ప్రకారం చర్యలు తెవాకోవడం జరుగుతుందని తెలియ పరిచారు, మధ్య ప్రాచ్య సంక్షోభం వలన వినియోగ సిలిండర్ కొరత రాకుండా నిలువలు తగినంతగా గ్యాస్ సిలిండర్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని గ్యాస్ ఏజెన్సీలకు ఆదేశాలు జారీ చేశారు అంతేకాకుండా పాఠశాలల్లో కానీ ప్రభుత్వ హాస్టల్స్ లో ఉన్న విద్యార్థులకు భోజనమునకు ఎటువంటి గ్యాస్ కొరత లేకుండా చూసుకోవాలని తెలియజేశారు, కేంద్ర ప్రభుత్వం గ్యాస్ వినియోగదారులకు బుకింగ్ చేసుకుని కాలవ్యవధిని పెంచారు 25 రోజులకు ఒకసారి మాత్రమే బుకింగ్ చేసుకునే సౌకర్యం కల్పించబడింది అని తెలియజేస్తూ గృహ వినియోగదారుడు మొదటి ప్రాధాన్యం వారికి సైలెండరు సరఫరాలో అంతరాయం లేకుండా 25 రోజులకు ఒకసారి బుక్ చేసుకున్న ప్రతి ఒక్కరికి సిలిండర్ అందించాలని హోటల్స్ మరియు రెస్టారెంట్లకు డొమెస్టిక్ సిలిండర్ సరఫరా చేసిన వారి మీద చర్యలు తీసుకుంటామని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ హసీనా సుల్తానా మరియు వీఆర్వోలు పాల్గొన్నారు.

03ATP11_03ATP11.qxd 11-03-2026 PM 11:57 Page 1



## 10వ తరగతి మోడల్ టెస్ట్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినంద సభ

అనంతపురం న్యూటౌన్, మార్చి 11 ప్రభాతవార్త

10వ తరగతి మోడల్ టెస్ట్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో బహుమతులు అంద జేశారు. కార్యక్రమం పిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రతిభ భారతి, అధ్యక్షతన ప్రారంభిం చారు. ముఖ్య అతిథిగా అనం తపురం డిప్యూటీ మేయర్ విజయ భాస్కర్ రెడ్డి, ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ రంగస్వామి, పిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ ఆలం, ఎఐఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు నరసింహా, ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు కేశవ, అంజన్ రెడ్డి, శ్రీరాములు నాయక్ మాట్లాడుతూ...




బహుమతులను అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులలో పరీక్ష భయం వెళ్లగొట్టలని పిఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి మోడల్ టెస్ట్ గత నెల నిర్వహించామని, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆర్ట్స్ కళాశాలలో 48 మంది విద్యార్థులకు బహుమతు లను అందజేశారు. అదేవిధంగా 2026లో పదవ తరగతి పబ్లిక్ పరీక్ష నందు ఉత్తీర్ణత శాతం మన జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కావున ప్రతి విద్యార్థి కూడా పబ్లిక్ పరీక్ష మంచి గా రాసి మంచి ఫలితాలు సాధించాలని కోరుకుం టున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎఫ్ జిల్లా నాయకులు శ్రవణ్, సంధ్య, ప్రసాద్, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు కవయిత్రి ఆటుకూరి మొల్లమాంబ జయంతి

అనంతపురం, మార్చి 11 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కవయిత్రి ఆటుకూరి మొల్లమాంబ జయంతి వేడుకల సందర్భంగా ఈనెల 13న ఉదయము 10.30 గంటలకు కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో కవయిత్రి ఆటుకూరి మొల్లమాంబ జయంతోత్స వమును నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ శాఖ ఉపసంచాలకులు కుష్బూ కొఠారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని అందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు, కుల సంఘ నాయకులు, ప్రజానీకం అందరూ తప్పక విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

## కూడేరు కేజీబీవీ పాఠశాలలో అడ్మిషన్ల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి

కూడేరు, మార్చి 11 ప్రభాతవార్త

మండలంలోని కేజీబీవీ పాఠశాల జూనియర్ కాలేజీలో 2026-27 విద్య సంవత్సరంకు సంబంధించి పాఠశాలలో ప్రవేశం కొరకు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఉమాదేవి బుధవారం విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆరవ తరగతికి 40 సీట్లు, పదవ తరగతికి ఒక్క సీటు, ఇంటర్ మొదటి సంవత్సరములో బైపిసి గ్రూపునకు 40 సీట్లు, ఇంటర్ రెండవ సంవత్సరం బైపీసీ గ్రూపుకు సంబంధించి ఆరు సీట్లు ఖాళీలు ఉన్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని మొదటి ప్రాధాన్యత డ్రాప్ అవుట్, తల్లి తండ్రి లేని విద్యార్థులకు ఉంటుందని తెలిపారు.

## బాలికలకు హెచ్‌పివి వ్యాక్సిన్

### - తరిమెల వైద్యాధికారి డా.శంకర్‌నాయక్

శింగనమల, మార్చి 11 ప్రభాతవార్త

జిల్లావైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణ కోసం మండల వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ, కమ్యునిటీ హెల్త్ సెంటర్‌లో 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పివి వ్యాక్సిన్ వేయడం జరిగిందని, తరిమెల పిహెచ్‌సి అధికారి డా.శంకర్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికలకు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ భారిన పడకుండా నివారించడానికి హెచ్‌పివి టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన ట్లు, ఈ వ్యాక్సిన్ కేవలం ఒక మో తాదు మాత్రమే ఇవ్వడం జరుగు తుం దని, బాలికల తల్లిదండ్రులకు ముందస్తుగా ఈ టీకా వేసే విషయాన్ని తెలియజేసి వారి అంగీకారం మేరకు వ్యాక్సిన్ వేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ గంగాధర్,



టీకాలు వేస్తున్న దృశ్యం

ఎంపిహెచ్ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, పిహెచ్ ఎన్ గ్రేస్ లత, ఆరోగ్య పర్యవేక్షకురాలు నాగమ్మ, ఏఎన్ఎంలు రమాదేవి, మోతాజ్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## శ్మాశాన వాటికలు సాధించే వరకు ఉద్యమాలు చేస్తాం

### - ఆఖరి రోజు శ్మాశాన సాధన యాత్రలో సాకే హరి

రాప్తాడు, మార్చి 11 ప్రభాతవార్త

చస్తే శవాలు పూడ్చాడానికి ఉద్యమాలు చేయాల్సి రావడం సిగ్గుచేటని ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండిపడ్డారు. బుధవారం రాప్తా డు నియోజకవర్గ కేంద్రానికి ఆఖరి రోజు శ్మాశాన సాధన యాత్ర చేరుకోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులర్పించి సాకే హరి విలేక రులతో మాట్లాడారు.

శ్మాశాన సాధన లక్ష్యంగా మార్చి 5నుండి కళ్యాణదుర్గంలో ప్రారంభించిన జీపు జాత ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాలను కలుపుకొని శ్మాశాన వాటిక లను సాధించుకోవడానికి పోరాటా లకు సిద్ధం కావాలన్నారు. అలాగే ఈ నెల 16న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే భారీ ధర్నాకు ఇదే తరహాలో కదిలి వచ్చి విజయవంతం చేయాలని పిలుప ునిచ్చారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షు లు సుగమంచి శ్రీనివాసులు, ఉరుముల సంఘం చియ్యేడు రాము, పూసల సంఘం జిల్లా అధ్యక్షులు పూ సల హనుమంతు, తిక్కన్న, కోమటి, జయరాం, జేఏసీ నాయకులు గాండ్లపర్తి రాము, తిమ్మయ్య, వెంకటేశు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సాకే హరి తదితరులు

## ప్రమాదకరంగా కల్వర్టు..ఆదమరిస్తే అంతే సంగతులు



కల్వర్టుకు రంధ్రం పడిన దృశ్యం

శింగనమల, మార్చి 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని కల్లుమడి గ్రామం నుంచి గుమ్మేపల్లి గ్రామా నికి వెళ్లే రహదారి మధ్యలో కల్వర్టుకు రంధ్రం పడి ప్రయాణి కులకు ప్రమాదకరంగా తయారై ంది. ఇరు గ్రామాల ప్రజలు నిత్య ం ద్విచక్ర వాహనాల్లో వెళ్తూ, చీకటి సమయంలో కల్వర్టు రంధ్రంలో వాహనం పడి గాయాలకు గురవు తున్నారని ప్రజలు వాపోతున్నారు. కొందరు ప్రజలు ఇబ్బంది పడరాదని కల్వర్టుకు పడిన రంధ్రంలో ఎండిన ముల్లకంపలను ఉంచారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టుకు ఏర్పడిన రంధ్రాన్ని పూడ్చి వేసి ప్రజలను ప్రమాదాల భారి నుంచి కాపాడాలని కోరుతున్నారు.

## .నేటి నుంచి 6వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం..

గార్లదిన్నె, మార్చి 11,ప్రభాతవార్త:

గార్లదిన్నెలోనికస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో 2026-2027 విద్యాసంవత్సరానికి 6వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం (ఎంపీసీ, బైపీసీ) ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎ.నాగసత్య తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థినులు నేటి నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎంపికైన వారికి ఉచిత వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు తదితర సౌకర్యాలు కల్పించబడతాయని తెలిపారు.



ప్రవేశాల వివరాలు వెల్లడిస్తున్న కెజిబివి గార్లదిన్నె ప్రిన్సిపాల్ ఎ. నాగసత్య.

## మాజీ మంత్రి కావూరి సాంబశివారావు మృతి పట్ల అనంత సంతాపం

అనంతపురం సిటీ, మార్చి 11 ప్రభాతవార్త

కేంద్ర మాజీ మంత్రి కావూరు సాంబశివరావు మృతి పట్ల వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. సుదీర్ఘ కాలం పార్లమెంట్ సభ్యునిగా కేంద్ర మాజీ మంత్రిగా కావూరి సాంబశివరావు రాష్ట్రానికి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఎంపిగా కలిసి పనిచేసిన అనుభవం ఉందన్నారు. కేంద్ర మంత్రిగా కావూరి సాంబశివరావు ఉన్న సమయంలో జిల్లా అభివృద్ధికి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయాలలలో సుదీర్ఘ అనుభవం ఉన్న కావూరి సాంబశివరావు మరణంతో ఒక అనుభవజ్ఞుడైన నాయకుడిని రాష్ట్రం కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతిని ఆయన తెలియజేశారు.



మాజీ మంత్రి కావూరి సాంబశివరావు

## జాతీయ స్థాయి సర్వే ఫలితాల విశ్లేషణపై వర్క్ షాప్




వర్క్‌షాపు నిర్వహిస్తున్న దృశ్యం



వర్క్‌షాప్‌కు హాజరైన విద్యాధికారులు, ఉపాధ్యాయులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 11 ప్రభాతవార్త

2024 సంవత్సరంలో 3, 6, 9 తరగతుల విద్యార్థులలో అభ్యసన స్థాయిలను అంచనా వేసే కార్యక్రమం లో నిర్వహించిన పరక్ జాతీయ స్థాయి సర్వే ఫలితాలపై ఈనెల 11 నుండి 12 వరకు రెండు రోజుల వర్క్ షాప్‌ను నగరంలోని ప్రభు త్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభించారు. దీనికి జిల్లా లోని ప్రతి మండలం నుంచి ఇద్దరు మండల విద్యాధి కారులు, ఇద్దరు కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయులు, నలుగురు ఉపాధ్యా యులు మొత్తం మండలానికి 8 మంది చొప్పున హాజర య్యారు. ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖా ధికారి ఎం.ప్రసాద్ బాబు, సమగ్రశిక్ష ఏపిసి శైలజ, ఉప విద్యాశాఖాధికారులు శ్రీనివాసరావు, లక్ష్మన్న హాజర య్యారు. డీసీఈబీ సెక్రెటరీ గంధమనేని శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాలల్లో వివిధ స్థాయిల విద్యార్థుల అభ్యసన ఫలితాలను విశ్లేషించారు.

## రఘురామ్ కుటుంబానికి అండగా తెలుగుదేశం పార్టీ

### - శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు



నివాళులు అర్పిస్తున్న దండు శ్రీనివాసులు

శింగనమల, మార్చి 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని చిన్నకా లువ వీధిలో నివసిస్తున్న మాజీ సిఆర్‌పిఎఫ్ జవాన్ రఘురామ్ అ నారోగ్యంతో కొద్దిరోజులుగా బా ధపడుతూ మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న శింగనమల మార్కెట్‌యార్డు చైర్మ న్ దండు శ్రీనివాసులు రఘు రామ్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘురామ్ కు టుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆయనతోపాటు పలువురు టీడీపీ నాయకులు దాసరి గంగాధర్, మునీంద్ర, డీలర్ మసూద్‌వలి, కాయల సురేష్, జడేజా తదితరులు ఉన్నారు.

## వైఎస్ఆర్‌సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు తరలి రండి

### గ్రామ కమిటీ అధ్యక్షులు బెస్త గోపాల్

శింగనమల, మార్చి 11 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి 16వ ఆవిర్భావ వేడుకలకు శింగనమల గ్రామ పంచాయితీ పరిధిలోని వైఎస్ ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని వైఎస్ఆర్‌సిపి శింగనమల గ్రామ కమిటీ అధ్యక్షులు బెస్త గోపాల్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ నేడు మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో నిర్వహించిన 16వ ఆవిర్భావ వేడుకల్లో వైసిపి మండల కన్వీనర్ ఆలూరు పరందామ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ సమన్వయ కర్త, మాజీ మంత్రి డా.సాకే శైలజానాథ్ హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

## స్మశాన వాటికకు ప్రహరీ ఏర్పాటు చేయండి

### - నీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్న గ్రామస్తులు



స్మశానంలో నీరు లేక ఎండిన బావి



స్మశాన వాటికకు ప్రహరీ గోడ లేని దృశ్యం

శింగనమల, మార్చి 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గోల్కొండ కింద ఉన్న స్మశాన వాటికకు ప్రహ రీని ఏర్పాటు చేయాలని పలువురు గ్రామస్తులు అధికారులను కోరుతు న్నారు. అంత్య క్రియలు చేసిన పిదప స్మశాన వాటికలో నీటి వస తి లేక వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టు న్నారు. ఒక ప్రత్యేక గదిని కూడా నిర్మించాలని అన్ని సామాజిక వర్గాలు ఇక్కడ అంత్యక్రి యలు నిర్వహిస్తున్న ందున అధికారులు స్పందించి వేగంగా పనులు మొదలు పెట్టాలని కోరుతు న్నారు. గతంలో గ్రామంలో ఉన్న నాలుగు స్మశాన వాటికలో మూ డింటికి ప్రహరీగోడ, అదనపు గది, సిసి రోడ్డు నిర్మాణం, నీటి సౌకర్యం కల్పించాలని అయి తే ఈ స్మశాన వాటికకు మాత్రం ఎవరు అడ్డుకు ంటున్నారో తెలియదు, ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

## మహిళలు హెచ్.పి.వి వ్యాక్సిన్ తీసుకోవాలి..సర్పంచు పార్వతి

బుక్కరాయసముద్రం, మార్చి 11 ప్రభాతవార్త

మహిళ జీవితాలను చిన్నాభిన్నం చేసే గర్భాశయం క్యాన్సర్ల నివారణకు ప్రతి మహిళ హెచ్‌పివి వ్యాక్సిన్ తీసుకోవాలని సర్పంచు పార్వతి అన్నారు. బుదవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకే ంద్రంలో సర్పంచు పార్వతి అధ్యక్షతన, వైద్యా దికారి స్వాతిలక్ష్మి, తెహరునిస ఆధ్వర్యంలో హెచ్‌పివి వ్యాక్సి న్‌నేషన్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లడుతూ 14 సంవత్సరాలు పూర్తి అయి న బాలికలకు వారి తల్లిదండ్రుల సమ్మతితో హెచ్‌పివి వైరస్ సోకకుండా ముందస్తుగా ఈ వ్యాక్సిన్ ఇస్తున్నా మన్నారు. ఈ వ్యాక్సిన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ హెచ్‌పివి వ్యాక్సిన్ ఉచితంగా వేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సిహెచ్‌ఓ మోహన్‌రావు, పిహెచ్‌ఎన్ సుజాత, సూపర్వైజర్ విజ య లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ ధనుంజయ్య, ఆరోగ్యకార్యకర్తలు యంఎల్‌హెచ్‌పిలు ఆశాకార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.




మాట్లడుతున్న సర్పంచు పార్వతి

## ఈస్ట్ నర్సాపురం కుంటకు నీరు అందించండి

### - బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి

శింగనమల, మార్చి 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఈస్ట్ నర్సా పురం కుంటకు నీరు విడుదల చేయాలని బుధవారం ఇరిగేషన్ శాఖ ఈఈ రాముకు బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

ఈస్ట్ నర్సా పురం కుంట ప్రాంతాల్లో సుమారు 100కుపైగా బోరు బావుల ద్వారా రైతులు పంటలు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారని ఈ కుంటకు శింగనమల చెరువు తూము నుంచి నీరు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ సరైన కాలువ లేకపోవడంతో ఆ నీటిని రైతులు వినియోగించ లేక పోతున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి శింనగమల తూము నుంచి ఈస్ట్ నర్సా పురం కుంట వరకు నీరు చేరే విధంగా కాలువలను ఏర్పాటు చేయాలని రైతులందరూ కోరుతున్నారన్నారు. రైతులందరూ తమ సొంత నిధులతో కాలువను తవ్వుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. కావున కాలవను తవ్వుకోవడానికి అధికారులు అనుమతులు ఇవ్వాలని ఈ కాలువ ఏర్పడితేదిగువ ప్రాంతంలోని రైతులకు సాగు నీరు అంది పంటల దిగుబడులుపెరిగి రైతు కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.

## గేదె దూడకు హెర్నియా ఆపరేషన్



గేదెకు ఆపరేషన్ చేస్తున్న దృశ్యం

శింగనమల, మార్చి 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాచేపల్లి గ్రామానికి చెందిన ఎం.రమేష్ అనే పాడి రైతు గేదె దూడ నెల రోజుల నుంచి అంబిలికల్ హెర్నీ యాతో ఇబ్బంది పడుతోం ది. ఇది గమనించిన రైతు స్థానిక పశువైద్య సిబ్బందిని సంప్రదించ గా శింగనమల ప్రాంతీయ పశువైద్యశాలకు రెఫర్ చేయడం తో బుధవారం గేదెను పశువైద్య శాలకు తీసుకురాగా, శింగనమల పశువైద్య సహాయ సం చాలకులు డా.జి. పద్మనాభం గేదెను పరీక్షించి రైతు అంగీకారంతో శస్త్ర చికిత్సను విజయవం తంగా నిర్వహి ంచారు. అనంతరం గేదెకు కావాల్సిన ఫ్లూయిడ్స్, యాంటి బయో టిక్స్, అనాలజిస్ట్, యాంటి ఇస్టమైన్స్ ఇచ్చి పంపినట్లు ఆయన తెలి పారు. ఈ శస్త్ర చికిత్స నిర్వహణలో పశువైద్య సిబ్బంది కల్పన, చంద్రశేఖ ర్‌లు పాల్గొన్నారు.

## అధికారులను కలిసిన ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం నేతలు

అనంతపురం న్యూటౌన్, మార్చి 11 ప్రభాతవార్త

ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు నగేష్ కార్యనిర్వాహక అధ్యక్షులు రంగప్ప, కార్యదర్శి వి శ్రీనివాసులు, ఆర్థిక కార్యదర్శి నాగప్పతో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం నేతలు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్‌బాబుని, ఉప విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావుని ఉమ్మడి పరీక్షల నిర్వహణ సెక్రెటరీ గంధమనేని శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు రవికుమార్, గౌస్, మస్తాన్రావు, వెంకటేష్, జి.కిషోర్, చంద్రకళ, హేమలత, తబితా, సతీషు, ఎన్వీఆర్ ప్రసాదు చంద్రశేఖర్, విజయ్ కుమార్, మద్దిలేటి, రఘునాథ్, కేసి శ్రీనివాసులు, నాగేంద్ర ఆంజనేయులు ఉన్నట్లు తెలిపారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి శైలజనాథ్

బుక్కరాయసముద్రం, మార్చి 11 ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శింగనమల నియోజ కవర్గం సమన్వయకర్త మాజీ మంత్రివర్యులు డాక్టర్ సాకే శైలజ నాథ్ బుదవారం బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు వజ్రం గంగరాజు ఆహ్వానం మేరకు వారి నూతన గృహప్ర వేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సాకేశైల జనాథ్ హాజరై నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బండ్లపల్లి ప్రతా పరెడ్డి, జడ్పిటీసీ నీలం భాస్కర్, రోటరీపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పాలు గుండప్ప, నాగరాజు ,నాగ, దాసరి రాముడు, బాల రాజు, స త్యాలు, మల్లేష్, అనిమేష్, దాసరి ఎర్రిస్వామి, తది తిరులు పాల్గొన్నారు.



నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి శైలజనాథ్

## కోటంక గుంటి కింద సుబ్రహ్మణ్యస్వామికి ముత్యాల హారం సమర్పించిన దంపతులు

గార్లదిన్నె, మార్చి 11,ప్రభాతవార్త:

గార్లదిన్నె మండలం కోటంక గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ గుంటి కింద సుబ్రహ్మణ్యస్వామి దేవాలయానికి ప్రసన్నాయపల్లి వాస్తవ్యులు శ్రీనాథ్ రెడ్డి, భవాని దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు భక్తి శ్రద్ధలతో ముత్యాల హారం (బంగారు శూలం, నెమలి డాలర్‌తో కూడినది) సమర్పించారు. ఈ హారం తూకం 7.90 గ్రాములు ఉండగా, దాని విలువ సుమారు రూ.1,25,000గా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



సుబ్రహ్మణ్యస్వామికి ముత్యాల హారం సమర్పిస్తున్న శ్రీనాథ్ రెడ్డి, భవాని దంపతులు.

04ATP11_04ATP11.qxd 11-03-2026 PM 11:35 Page 1



## ఆదరణ సేవా హోమ్ నందు టీసీ వరుణ్ పుట్టినరోజు వేడుకలు

అనంతపురం కల్చరల్, మార్చి 11 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు జనసేన నాయకుడు అహుడా చైర్మన్ టీసీ వరుణ్ పుట్టినరోజు వేడుకలలో భాగంగా పదవ డివిజన్ ఇంచార్జ్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఆజాద్ నగర్ నందు గల ఆదరణ సేవా హోమ్‌లో ఉన్న బాలికలకి ,వృద్ధ మహిళలకి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ,నగర అధ్యక్షుడు బాబురావు హాజరుకాగా జిల్లా కార్యదర్శి ఇండ్ల కిరణ్, జనసేన నాయకులు ఆరేటి వంశీ,రమణ తదితరులు పాల్గొన్నారు..

ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ వరుణ్ పుట్టిన రోజున ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.



ఆదరణ సేవా హోమ్ నందు టీసీ వరుణ్ పుట్టినరోజు వేడుకలు

## గ్యాస్ దరల పెంపుతో సామాన్యులపై పెనుభారం

### పెంచిన గ్యాస్ ధరలను ప్రభుత్వమే భరించాలి - మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

### గ్యాస్ ధరల పెంపుపై సిలెండర్లు మోస్తూ కేతిరెడ్డి వినూత్న నిరసన

ధర్మవరంటౌన్ మార్చి 11 ప్రభాతవార్త

గ్యాస్ ధరల పెంపుతో సామాన్యులపై పెనుభారం పడుతుందని, రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ధరలను భరించాలని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం గ్యాస్ ధరల పెంపునుకు నిరసనగా సిలెండర్లను మోస్తూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం గృహ వినియోగదారులపై 14.2కేజీల సిలెండర్ పై రూ.60లు పెరగడం జరిగిందన్నారు. అలానే కమర్షియల్ సిలెండర్ పై రూ.115 లకు పెంచడం జరిగిందన్నారు. ప్రస్తుతం యుద్ధం పరిస్థితుల నేఫథ్యంలో గ్యాస్ కొరత తీవ్రంగా ఉందని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గృహ వినియోగ దారులు మళ్లీ సిలెండర్ బుక్ చేయాలంటే 21రోజులు వరకు బుకింగ్ లేక పోవడం దారుణమన్నారు. అలానే వాణిజ్య సిలెండర్లకు బుకిం గ్స్ లేక పోవడం వలన హోటల్లు, హాస్టల్లు, పీజీలలో ఆకలి కేకలు వ్యాప్తి చెందే అవ కాశం ఉందన్నారు. గతంలో 2008లో మాజీ ముఖ్య మంత్రి వైఎస్సార్ హయాంలో కేంద్రం గ్యాస్ ధరలు పెంచితే ఆ భారం మహిళలపై పడకుండా అప్పటి ప్రభుత్వం సిలెండర్ పై రూ.50లు పెంచిన భారాన్ని భరించడం జరిగిం దన్నారు. పెంచిన గ్యాస్ ధరలను ప్రజలపై వేయకుండా ప్రభుత్వం భరించా లన్నారు. మహిళలకు యేడాదికి మూడు సిలెండర్లు ఉచితంగా ఇస్తామని చెప్పి ఆర్భా టంగా మొదలు పెట్టారన్నారు. పథకం ప్రారంభించిన తర్వాత ఒక సిలెండర్‌కు మాత్రమే రాయితీనిచ్చి ఆ తర్వాత అటకెక్కిం చారన్నారు. చంద్రబాబు ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించక పోగా రూ.1 సెస్ వేసి పెంచిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగితే తాము ఖండిచక పోవడం వలన కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరల మూల్యాన్ని చంద్రబాబు తప్పుడు ప్రచారం కారణంగా రాష్ట్రం ఖాతాలో వేసుకోవడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం 2008లో క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర 99 డాలర్లు ఉన్నప్పుడు లీటర్ పెట్రోల్ రూ.51 ఉండగా డీజిల్ రూ.36లు ఉందని ప్రస్తుతం బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 90 డాలర్లు ఉండగా లీటర్ పెట్రోల్ రూ.109, డిజిల్ రూ.90లు ఉండటంలో ఆంతర్యమమిటన్నారు. ఎందుకని ఇంత పెద్ద మొత్తంలో పెట్రోల్, డీజిల్ ధరలను పెంచారని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో చంద్రబాబు ప్రభుత్వం ప్రజా క్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పట్టణాధ్యక్షులు కోటిరెడ్డి బాలిరెడ్డి, నీలూరి ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్, మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందమూరి నారాయణరెడ్డి, కత్తె పెద్దన్న. కౌన్సిలర్ లు బోయరమాదేవి, కత్తె ఆదిలక్ష్మి, సబేహా, పద్మజ, సునిత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



సిలిండర్లను మోస్తూ నిరసన తెలుపుతున్న కేతిరెడ్డి,నాయకులు

## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గ్రామాల్లో జలబాట- ప్రజల వద్దకే ప్రజా నాయకుడు

### క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే

రొళ్ల మార్చి 11 (ప్రభాతవార్త):

మండలంలో తాగునీటి సమస్యల పరిష్కారంపై స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు బుధవారం రొళ్ల మండలంలోని కొడగార్లగుట్ట, హనుమంతనపల్లి, బి.జి హళ్లి హై స్కూల్,కె.పి తాండ స్కూల్, రత్నగిరి రంగనపల్లి,వెంకటంపల్లి తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే ఆకస్మిక పర్యటన చేశారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి,అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపారు. తోలుతూ ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఐదేళ్ల వైసీపీ నిర్లక్ష్య పాలన సాగించింద న్నారు. అభివృద్ధికి నోచుకోని మడకశిర నేడు మన కూటమి ప్రభుత్వంలో ప్రగతి పథంలో పయనిస్తోందన్నారు.

ఈ అభివృద్ధిని ఓర్వలేని కొందరు పనిగ ట్టుకుని సృష్టిస్తున్న కుట్రపూరిత అసత్య ప్రచారాల పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండి వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు.అలాగే మీ సేవకుడిగా నా కార్యాలయం తలుపులు నా మొబైల్ మీకు 24 గంటలూ అందుబా టులోనే ఉంటాయని మీకు ఏ కష్టం వచ్చినా సమస్యను ఒక చిన్న మెసేజ్ ద్వారా నా దృష్టికి తీసుకొని వస్తే తక్షణమే స్పందిస్తానని తెలియజేశారు. మడకశిర నియోజకవర్గంలోని చెరువులకు హంద్రీనివ ద్వారా నీరు తెచ్చిన విషయాలను కూడా గుర్తు చేశారు. ప్రథమ ప్రాధాన్యతగా మడకశిర నియోజకవర్గంలో నీటి సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ప్రజలకు వివరించారు. గ్రామా లలో జరుగుతున్న పలు అభి వృద్ధి కార్యక్రమాలను రోడ్ల పనులను పర్యవేక్షించారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారా యణ సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, తెదేపా మండల కన్వీనర్ జి.కె ఈరన్న కుంచి టిగా వక్కలిగా రాష్ట్ర సాధికారిక కన్వీనర్ వి.యం పాండురంగప్ప ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ,క్లస్టర్ ఇంచార్జ్ కొత్తపాళ్యం మంజునాథ్ సింగల్ విండో డైరెక్టర్ భరత్,మురళి స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ యోగానంద్,తెదేపా బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసప్పపాళ్యం నాగరాజు యూనిట్ ఇంచార్జ్ హేమంత్ కుమార్, తెదేపా బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి రవికుమార్ టి.ఎన్.టి,యు.సి జిల్లా ఉపాధ్యక్షులు బ్యాడగేరి మూర్తి,తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడే సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే దృశ్యం

## ఆదర్శ పాఠశాలలు మిస్సింగ్ అయిన పాల్ ల్యాబ్ ట్యాబ్‌లపై ఆర్‌జెడి విచారణ

అమరాపురం మార్చి 11 ప్రభాతవార్త

అమరాపురం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గత నాలుగు నెలల క్రితం పాల్ ల్యాబ్ ట్యాబ్ లు దాదాపు 20 మిస్సింగ్ కావడంతో కడప ఆర్జెడి కే శ్యామల్, ఏ డి వినయ్ మోహన్, డిప్యూటీ డి వైఇఒ జాన్ రెడ్డప్ప లు బుధవారం ఆదర్శ పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. గత నవంబర్ నెల మొదటి వారం నందు పాఠశాల యందు 20 ట్యాబ్లు కనిపించకపోవడంతో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కే. ప్రియా ఒక స్థానిక పోలీ స్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడంతో పాటు విద్యశాఖ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీనిపై ఆర్జెడి బుధవారం విచారణ చేయడం జరిగింది. అదేవిదంగా రికార్డులను ప్రిన్సిపాల్ కె. ప్రియా ఒక సమక్షంలో పరిశీలన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిస్థాయి విచారణ అనంతరం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకు ఒటామ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా బెళగ ల్ ఆదర్శ పాఠశాలలో కూడా ట్యాబ్లు మిస్ అయినట్లు దీనిపైన కూడా విచారణ నిర్వహిస్తున్నట్లు ఆయన పాత్రికేయులకు తెలిపారు. అనంతరం ఆదర్శ పాఠశాల వద్ద మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం తోపాటు అధికా రులు విద్యార్థులతో పాటు సహపంక్తిగా భోజనం చేశారు. అన్నం సరిగా ఉడకలే దని సంబంధిత ఏజెన్సీకి సూచించడంతోపాటు భవిష్య త్తులో ఇది మరలా పునరావృతం కాకూడదని తెలియజేశారు. విద్యార్థులకు కోడిగుడ్లను పెద్ద సైజులో ఉండే వాటిని అందజేయాలని తెలిపారు. ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహాన్ని కూడా పరిశీలించారు. అనంతరం కేజీబీవీ పాఠశా లను సందర్శించి తరగతి గదులను ప్రిన్సిపాల్ అనిత సమక్షంలో పరిశీలిం చారు. పదవ తరగతి విద్యార్థులతో కాసేపు ముచ్చటిస్తూ 100 ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులను తమ బిడ్డల చూసు కోవాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. అనంతరం స్థానికంగా ఉన్న సమస్య లను బోధన బోధనీతర సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ అనిత ఏపీ ఎంఎస్ ప్రిన్సిపల్ కే ప్రియాంక, వైస్ ప్రిన్సిపల్ హనుమన్న, కెజిబివి ఉపాధ్యాయురాలు జానకిదేవి పాల్గొన్నారు.


ఆదర్శ పాఠశాల వసతి గృహం పరిశీలన దృశ్యం


రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

## ఉపాధ్యాయుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నేతలు

అనంతపురం మార్చి 11, ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా విద్యాశాఖ జిల్లా అధికారులను ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జిల్లా నేతలు ఆదివారం ప్రత్యేకంగా కలిశారు. ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘానికి నూతన కార్యవర్గం ఇటీవల ఏర్పడింది. జిల్లా అధికారులు పరిచయం చేసుకునేందుకు, ఉపాధ్యాయ సమస్యలను అధికా రుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ సందర్భంగా సంఘం జిల్లా నేతలు కల వడం విశేషం. నూతనంగా ఏకగ్రీవంగా ఎంపికైన ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు నగేష్ , కార్యనిర్వాహ క అధ్యక్షులు రంగప్ప , కార్యదర్శి వి. శ్రీనివాసులు, ఆర్థిక కార్యదర్శి నాగప్ప , తదితర ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జిల్లా నేతలు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబును, ఉప విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు , ఉమ్మడి పరీక్షల నిర్వహణ సెక్రెటరీ గంధమనేని శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు.

విద్యాశాఖ అధికారిని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం నేతలు ఉప విద్యాశాఖ అధికారి తో సహా వెళ్లి కలిశారు.ఈ కార్య క్రమంలో ఎంఈఓ రవికుమార్, ప్రభుత్వ ఉపా ధ్యాయ సంఘం జిల్లా నేతలు గౌస్ , మస్తాన్ రావు, వెంక టేష్ గారు జి కిషోర్ , చంద్ర శేకళ పోసిన హేమలత, తబి తా సతీష్,, ఎన్విఆర్ ప్రసాదు చంద్రశేఖర్, విజయ్ కుమార్, మద్దిలేటి, రఘు నాథ్, కే సి శ్రీని వాసులు, నాగేంద్ర ఆంజ నేయులు జిల్లా విద్యాశాఖ అధి కారులు కలిసిన వారిలో ఉన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం నేతలు చొరవతో జిల్లా అధికారుల దృష్టికి తీసుకొస్తారని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులను కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయ సం ఘానికి చేయూతని వ్వాలని విజ్ఞప్తి చేశారు.


విద్యాశాఖ జిల్లా అధికారులను కలిసిన ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం

## పేరుకే ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్...!

### - నేటికీ బాధ్యతలు అప్పగించని వైనం - బాధ్యతలు అప్పగించాలని పలు మార్లు కోరిన స్పందించని ఏసి

అనంతపురం న్యూటౌన్, మార్చి 11 ప్రభాతవార్త

జిల్లా విద్యాశాఖ పరీక్షల విభాగంలోని ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్‌కు ఎలాంటి బాధ్యతలు అప్పగించలేదు. దీంతో పేరుకే ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్‌గా ఉన్నారు. తనకు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించాలని పలుమార్లు ఏసిని కోరినప్పటికీ స్పందించలేదని తెలిసింది. ఈ విషయం విద్యాశాఖ అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోకపోవడం గమనార్హం. అనంతపురం జిల్లా విద్యాశాఖ పరీక్షల విభాగంలో ఓపెన్ స్కూల్ విభాగం కూడా ఉంది. ఆ విభాగానికి టీచర్లను జిల్లా కోఆర్డినేటర్‌గా నియమించడం జరుగుతుంది. అయితే జిల్లాల విభజన తర్వాత జిల్లా కోఆర్డినేటర్ పోస్టును సత్యసాయి జిల్లాకు కేటాయించడం జరిగింది. దీంతో ఏసి ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ బాధ్యతలను కూడా నిర్వహిస్తున్నారు. అయితే తాజాగా పలు జిల్లాలకు ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్లుగా టీచర్లను నియమిస్తూ ఓపెన్ స్కూల్ డైరెక్టర్ ఆర్. నరసింహారావు ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా అనంతపురం జిల్లా ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్‌గా నార్పల మండలం కేశేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బి.నాగేంద్రను నియమించారు. దీంతో ఆయన తనను రిలీవ్ చేయాలని ఆ ఉత్తర్వులను కేశేపల్లి జడ్పిహెచ్ఎస్ హెచ్ఎంకు ఇవ్వగా.... ఆ ఉత్తర్వులు సరిగా లేదని రిలీవ్ చేయలేదని తెలిసింది. ఇదే విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన్ను రిలీవ్ చేయాలని గత నెల 28న ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వులు ఆధారంగా ఆ హెచ్ఎం ఆయన్ను రిలీవ్ చేయడం జరిగింది. ఆ తర్వాత జిల్లా కోఆర్డినేటర్ జిల్లా విద్యాశాఖ అధికారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ తర్వాత ఏసి వెంకటేశులను కూడా కలిశారు. తనకు ఓపెన్ స్కూల్ డైరెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి జారీ చేసిన ఉత్తర్వులను ఏసికి చూపించారు. తనకు ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించాలని కోరడం జరిగింది. అయితే ఏసి ఇప్పటి వరకు ఎలాంటి బాధ్యతలు అప్పగించలేదని తెలిసింది. అయినా కూడా జిల్లా కోఆర్డినేటర్ ప్రతిరోజు కార్యాలయానికి వచ్చి ఏసిని కలిసి బాధ్యతల అప్పగించాలని కోరు తున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోలేదని తెలిసింది. ఈ విషయం విద్యాశాఖ అధికారులకు తెలిసినప్పటికీ కూడా వారు కూడా పట్టించుకోలేదని ఆయన తన సన్నిహితులతో చెప్పి బాధపడ్డారు. ఈనెల 2 నుండి 12వ తేదీ వరకు ఓపెన్ స్కూల్ ఇంటర్మిడియేట్ పరీక్షలు జరుగుతున్నాయి. అలాగే ఈనెల 16 నుండి ఓపెన్ స్కూల్ 10వ తరగతి పరీక్షలు కూడా ప్రారంభం కాబోతున్నాయి. ఈనెల 10వ తేదీ ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్‌లో మధ్యాహ్నం జరిగిన ఓపెన్ స్కూల్ పరీక్షల సిఎస్, డివోల మీటింగ్‌లో కూడా జిల్లా విద్యాశాఖ అధికారి ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్‌ను స్టేజ్ మీదకు పిలిచి, బి.నాగేంద్ర ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ అని అందరికీ పరిచయం కూడా చేయడం జరిగింది. కానీ ఎలాంటి బాధ్యతలు అప్పగించకపోవడం గమనార్హం. దీనిని బట్టి చూస్తే ఓపెన్ స్కూల్ స్టేట్ డైరెక్టర్ ఇచ్చిన ఉత్తర్వు లను ఏసి అమలు చేయక పోవడం, కనీసం గౌరవం కూడా ఇవ్వలేదన్నది స్పష్టంగా అర్థం అవుతుంది. తనకు ఏసి ఎలాంటి బాధ్యతలను అప్పగిం చకపోవడంతో జిల్లా కోఆర్డినేటర్ తనకు తానే లోలోపల కృంగిపోతున్నారు. ఈ విషయం విద్యాశాఖ అధికారులకు తెలిసినప్పటికీ కూడా పట్టించుకో కపోవడం పలు విమర్శలకు దారితీస్తుంది. అయితే దీనిపైన విద్యాశాఖ ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.


ఓపెన్ స్కూల్ డైరెక్టర్, డీఈవో జారీ చేసిన ఉత్తర్వులు

**బాధ్యతలు ఇవ్వలేదన్నది తెలియదు: డీఈఓ. ఎం. ప్రసాద్ బాబు**

ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ గా కేశేపల్లి జడ్పిహెచ్ఎస్ స్కూల్ అసిస్టెంట్ బి.నాగేంద్రను నియామిస్తూ ఓపెన్ స్కూల్ స్టేట్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన్ను స్కూల్లో రిలీవ్ చేయకపోతే మరొక ఉత్తర్వులు కూడా ఇచ్చాము. అప్పుడు ఆయన రిలీవ్ అయ్యారు. ఆయనకు ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ బాధ్యతలను అప్పగించాలని ఏసికి చెప్పడం జరిగింది. అయితే ఇప్పటివరకు ఆయనకి ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించలేదన్న విషయం నాకు తెలియదు. ఆయనకు వెంటనే ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించేలా చర్యలు తీసుకుంటాము.

## పారిశుద్ధ్యం పై స్పెషల్ డ్రైవ్ - డంపింగ్‌యార్డ్‌ను పరిశీలించిన కమిషనర్

అనంతపురం, మార్చి 11, ప్రభాతవార్త

నగరంలో సంపూర్ణ పారిశుద్ధ్య నిర్వహణకు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి రోడ్డుకు ఇరువైపులా ఉన్న మట్టికుప్పలు, చెత్తకుప్పలను తరలించారు. సాధారణ పర్యవేక్షణలో భాగంగా బుధవారం నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్‌రావు ఎర్రనాల కొట్టాల, గుత్తిరోడ్డు, కలెక్టర్ ఆఫీస్,జెన్‌టియు రోడ్డు, ఎన్‌టిఆర్ మార్గ్, కమలానగర్ తదితర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డివిజన్‌లో నేటి నుండి రెండురోజుల పాటు ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ ద్వారా వాహనాలు ఏర్పాటు చేసి జెసీబీతో మట్టిని తొలగించారు.

కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ఆరోగ్య అధికారి బి.ఎల్.నరసింహ, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొ న్నారు. అనంతరం కమిషనర్ డంపింగ్ యార్డుకు వెళ్ళి చెత్త వేరుచేసే విధానాన్ని పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.


స్పెషల్ డ్రైవ్ ద్వారా మట్టిని ప్రత్యేక వాహనాలలో తరలిస్తున్న సిబ్బంది

## రికవరీలు, బాధ్యులపై చర్యలు లేనపుడు ఎందుకీ సామాజిక తనిఖీలు..?!

### -2023-24 మధ్య జరిగిన అవినీతిలో రికవరీలెంతో నేటికీ వెల్లడించని దైన్యం - నేడు ఉరవకొండ మండల కేంద్రంలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజా వేదిక - మండలంలో 2024-25 మధ్య రూ.8.17 కోట్లు విలువైన 1,394 పనులు - గతానికి భిన్నంగా కేవలం ముగ్గురు డిఆర్‌పిలతో కొనసాగిన సామాజిక తనిఖీ - మారిన నిబంధనలతో అవినీతి, అక్రమాలు బయటపడటం కూడా కష్టమేనేమో !

ఉరవకొండ, మార్చి 11 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు బయటపడుతున్నా దోచుకున్న సొమ్ము రికవరీలమాట అటుంచితే అక్రమార్కులపై చర్యలు తీసుకోవడం లేదని అలాంటప్పుడు ఈ సామాజిక తనిఖీలు, ప్రజా వేదికలు ఎందుకని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అవినీతిపరులు, అక్రమార్కులపట్ల చర్యలు తీసుకోకుండా కొందరు రాజకీయ పార్టీల నాయకులకు కొమ్ముకాస్తూ డ్వామా అధికారులు వ్యవహరిస్తున్న ఉదాశీన వైఖరి విమర్శలకు తావిస్తోంది. దీంతో మనం ఏం చేసినా చెల్లుతుందని కొందరు ఉపాధి సిబ్బంది, అధికారులు భాగస్వాములై ఎలాంటి భయం, అడ్డూ అదుపు లేకుండా పనులు చేయకుండానే పనులు చేసినట్లు చూపి వేలు, లక్షలాది రూపాయలు దిగమింగడం, బోగస్ కూలీలను సృష్టించి వారి పేర్లతో కూలీ సొమ్ము సైతం దోచుకోవడం లాంటివి అనేకం సామాజిక తనిఖీల్లో వెలుగులోకి వస్తుండటం మండలంలో ప్రతి ఏడాది సర్వ సాధారణం అయింది. అయితే ఇలాంటి వాటిని కట్టడి చేయాలంటే బయట పడిన అవినీతి, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన డీడబ్ల్యూఎంఏ అధికారులు తీరు అనేక అనుమానాలకు తావిస్తోంది. లక్షల్లో రికవరీలు చేయాల్సిన చోట కనీసం వందలు, వేలల్లో కూడా రికవరీలు చేయకుండా అవినీతికి ఊతమిచ్చినట్లు వ్యవహరిస్తున్న కొందరు అధికారుల తీరు అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. ఉరవకొండ మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధిహామీ పనులను ఒక్కసారి పరిశీలిస్తే.. మండలంలో 9,15,44,366 రూపాయలు విలువైన పనులు జరుగగా సామాజిక తనిఖీ అనంతరం ప్రజావేదికలో తనిఖీ బృందాలు 78,66,935 రూపాయల నిధులు దుర్వినియోగం అయినట్లు ఆధారాలతో బయటపెట్టారు. అయితే డ్వామా, విజిలెన్స్ అధికారులు సామాజిక తనిఖీ బృందాలు బయట పెట్టిన అవినీతి అక్రమాలను పరిశీలించి 62,11,720 రూపాయలను డ్రాప్‌చేసి కేవలం 9,29,014 రూపాయలు మాత్రమే రికవ రీకు ఆదేశించారు. 7,26, 201 రూపా యలు విలువైన పనుల్లో అక్రమాలను సరిచేసు కోవడానికి అవకాం ఇచ్చి కేవలం 1,73,500 రూపాయలు ఫైన్ వేశారు. అయితే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సామాజిక తనిఖీ ప్రారంభమయ్యే సమయానికి కూడా గత సామాజిక తనిఖీలో బయటపడ్డ అక్రమా లకు సంబ ంధించి ఎంత సొమ్ము రికవరీ చేశారో..ఎంత మందిపై చర్యలు తీసుకున్నారో నేటికీ జిల్లా అధికారులు వెల్లడించకపోవడం విమ ర్శలకు తావిస్తోంది. ఈక్రమంలో మండలంలో 01-04-2024 నుండి 31-03- 2025 వరకు జరిగిన 8,17,73,109 రూపాయలు విలువైన పనులకు సంబంధించి మరొకమారు గత ఏడాది డిసెంబర్ 18 నుండి ఈ ఏడాది మార్చి 9 వరకు సామాజిక తనిఖీ జరిగింది. గతానికి భిన్నంగా ఒక ఎస్ఆర్‌పీ పర్యవేక్షణలో కేవలం ముగ్గురు డీఆర్‌పీలు మాత్రమే మండలం అంతటా పనులను తనిఖీ చేసి నివేదికలు తయారు చేయడం విశేషంగా చెప్పాలి. నేడు ప్రజా వేదిక జరుగనుండగా ముగ్గురు డీఆర్‌పీలు అవినీతి, అక్రమాలను వెలికితీసి బయటపెడతారా?..పెట్టగలరా? లేక అంతా బాగానే జరిగిందని మూసిపెడతారా అన్నది వేచి చూడాల్సి ఉంది.




## హెచ్పిసీఎల్ పైప్‌లైన్ వద్ద మాక్ డ్రిల్ పరిశీలించిన జాయింట్ కలెక్టర్

గార్లదిన్నె, మార్చి 11,ప్రభాతవార్త:

గార్లదిన్నె నుంచి మార్థాడు వరకు ఉన్న హెచ్పిసీఎల్ పైప్‌లైన్ సైట్ వద్ద బుధవారం నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. కంట్రోల్ సెంటర్ (దిది) నుండి అందిన సమాచారంతో అక్కడికి చేరుకున్న జాయింట్ కలెక్టర్ పైప్‌లైన్ ప్రాంతంలో అమలు చేస్తున్న భద్రతా చర్యలను సమీక్షించారు. ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు అధికారులు, సిబ్బంది ఎలా స్పందించాలి, ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలను ఈ మాక్ డ్రిల్ ద్వారా ప్రదర్శించారు.ఈ సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం ఎంత ముఖ్యమో అధికారులు వివరించారు. పైప్‌లైన్ భద్రత, అప్రమత్తత, సమన్వయం వంటి అంశాలపై జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల సంబంధిత శాఖల అధికారులు, హెచ్పిసీఎల్ సిబ్బంది మరియు భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.


పైప్‌లైన్ భద్రతా చర్యలను సమీక్షిస్తూ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్.

## అభివృద్ధి, పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి

### ఇంజనీరింగ్ అధికారుల సమీక్షలో కమిషనర్ జస్వంత్‌రావు

అనంతపురం, మార్చి 11, ప్రభాతవార్త

నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు కమిషనర్ జస్వం త్‌రావు ఆదేశించారు. బుధవారం ఆయన ఛాంబర్‌లో ఇంజనీరింగ్, పారిశుద్ధ్య అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర ంతరం పర్యవేక్షణ చేయాలని, శివారు ప్రాంతాల్లోని ప్రజలు నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. వేసవి దృష్ట్యా ముఖ్యమైన ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, పార్కు లను పరిశుభ్రంగా ఉంచ డం, ఆట విడుపు కోసం ఏర్పాటుచేసిన పరికరాలు సక్రమంగా పనిచేసేలా చూ డాలని ఏవైనా పరికరాలు దెబ్బతిని ఉంటే వాటి స్థానాల్లో కొత్తవి ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు జాకీర్ హుస్సేన్, చంద్రశేఖర్, ఆరోగ్యఅధికారి నరసింహులు, అసిస్టెంట్ ఇంజనీ ర్లు, తదితరులు పాల్గొన్నారు.


ఇంజనీరింగ్ అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్